జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 08-11-2025


కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 7 : గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉంటుండడంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కోడి కూయక ముందే ఇళ్లకు వెళ్లి ప్రచారాలు ప్రారంభిస్తున్నారు. జిల్లాలోని పలు పంచా యతీల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఉదయం వేళలోనే ప్రచారాన్ని ప్రారంభి స్తున్నారు. సూర్యోదయానికి ముందే అభ్యర్థులు తమ అనుచరగణంతో గ్రామంలోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు.

ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఉదయం వేళల్లోనే గ్రామంలోని ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. పల్లెలకు చెందిన పలువురు వ్యక్తులు దగ్గరలో గల పట్టణాల్లో స్వయం ఉపాధి పొందుతుండడం, వ్యాపారాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిని కలిసి ఓటు అడగడానికి అభ్యర్థులు మధ్యాహ్నం సమయాల్లో పట్టణాల్లో సైతం ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం వరి కోతలు పూర్తి చేసుకున్న రైతులు నారు పోయడం, ముందస్తుగా నారు పోసుకున్న రైతులు నాట్లు వేయడం వంటి పనులు చేస్తున్నారు. దీంతో రైతులను, వ్యవసాయ కార్మికులను కోడి కూత సమయాని కంటే ముందు నిద్రలేపి మరీ ఓట్లు వేయాలని నాయకులు అభ్యర్థిస్తుండడం విశేషం. ఉదయం పూట ఓటర్ల వద్ద నుంచి హామీ తీసుకుంటే తప్పకుండా ఓటు వేస్తారని అభ్యర్థులు విశ్వసిస్తున్నారు. మరికొందరు అభ్యర్థులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులు, వ్యవసాయ కూలీలను కలిసి ఓట్లను అభ్యర్థిస్తుండడం జరుగుతోంది.



# ఓటర్లకు గాలం..

- గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఆఫర్లు
- గంపగుత్త ఓట్లపై నజర్ - కుల సంఘాలకు తాయిలాల ఎర

# విషపు ఆహారం తిని 76 గొర్రెలు మృతి



## - 10 లక్షల వరకు నష్టపోయిన గొర్ల కాపరులు

మల్యాల, డిసెంబర్ 6,ప్రజా జ్యోతి:

విషపు ఆహారం తిని దాదాపు 76 పైగా గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని రామన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల మండలం లోని రామన్నపేట గ్రామానికి చెందిన తడుక గంగన్న గొర్రెలు,దండిక మల్లేశం గొర్ల కాపరుల గొర్రెలను నూక పెల్లి గ్రామ శివారులోని ఓ రైస్ మిల్ ప్రాంత పొలంలో మేపుతున్నారు.ఆ ప్రాంతంలో ముక్కిపోయిన బియ్యము పడి ఉండగా అవి బుక్కిన గొర్రెలు అత్వస్థకు గురయ్యాయి. గొర్ల కాపరు గమనించి పశువైద్యాధికారిని సంప్రదించగా విషపు ఆహారం తినడం వలన ఇలా జరిగిందని తెలిపాడు.

మిగతా 2లో...

# వివాహిత మహిళ అదృశ్యం

## కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7(ప్రజాజ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లి చెందిన తోకల నవీన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నా భార్య తోకల లక్ష్మి 2017లో వివాహం చేసుకున్న మాకు ఏడు సంవత్సరాల కుమారుడు నాలుగు సంవత్సరాల కూతురు సంతనం కలదు. నా భార్య ఇంటి వద్దనే బీడీలు చుట్టుకుంటూ జీవిస్తున్నాం .ఆదివారం ఉదయం పదిగంటలకు చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని చుట్టుపక్కల బంధువుల లోను వెతికినా నా భార్య లక్ష్మి జాడ దొరకలేదని ఫిర్యాదు లో తెలిపాడు .ఎల్లారెడ్డిపేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు.

# ఎన్నికల భద్రత కోసం పోలీసులు అప్రమత్తం




**మెట్‌పల్లి, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి:**
గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఫోర్స్‌తో కలిసి పోలీసులు విస్తృత ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. వెల్లుల్ల, జగ్గాసాగర్ వంటి కీలక గ్రామాల్లో పరిస్థితులను పరిశీలిస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా పోలీస్ సిబ్బంది పర్యటించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ప్రజలు నిర్మలమైన, స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ కుమార్, పట్టణ ఎస్ఐ కిరణ్ కుమార్ గౌడ్, రాజు నాయక్, ఇబ్రహీంపట్నం ఎస్సై, మల్లాపూర్ ఎస్ఐ రాజు తో పాటు సర్కిల్‌కు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

## వలాపూర్ ప్రగతి మా లక్ష్యం
## బిఆర్ఎస్ అభ్యర్థి శోభ వెంకటస్వామి

**వీణవంక, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):**
వలాపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రజల ఆశీస్సులు తనకు బలమని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జీడీ శోభ వెంకటస్వామి అన్నారు. ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటిని ప్రభుత్వం దాకా తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తానని అన్నారు.గ్రామంలో ప్రాథమిక వసతుల బలోపేతమే తమ ప్రధాన లక్ష్యమని జీడీ శోభ తెలిపారు. శుద్ధి నీటి సరఫరా విస్తరణ, చెరువు అభివృద్ధి, రైతులకు పూర్తి సహకారం,రహదారులు%--%డ్రైనేజ్%--%వీధి దీపాల సౌకర్యాల పెంపు, గ్రామంలో శాంతి భద్రతలు, మహిళా శక్తికరణ, స్వయం ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగావకాశాల కల్పన, వృద్ధులు%--%వికలాంగులకు మరింత ఆదరణ వంటి కార్యక్రమాలు చేపడతామని మాట్లాడారు.ప్రతి ఇంటి సంక్షేమమే తన సంకల్పం అన్నారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత" అని ఈసందర్భంగా తెలిపారు.



## పెద్దపల్లిలో కాంగ్రెస్ బలోపేతం
**- కొత్త చేరికలతో ఎన్నికల సమీకరణాలు మారతాయా**

**పెద్దపల్లిజిల్లాప్రతినిధి,నెంబర్7,(ప్రజాజ్యోతి):**పెద్దపల్లినియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చేరికలు పెరుగుతున్నాయి. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై తీసుకుంటున్న చొరవ స్థానిక నాయకులను ఆకర్షిస్తున్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆదివారం జరిగిన కార్యక్రమంలో కాసులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఆవునూరి రాజేశం, అలాగే శ్రవణ్, సుమన్, జితేందర్, బొడ్డ శ్రీకాంత్, అవునూరి శివమణి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే విజయరమణ రావు స్వయంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ చేరికల వల్ల పెద్దపల్లి మండల రాజకీయాల్లో ఏ మార్పులు చోటు చేసుకుంటాయి? గ్రామస్థాయి నాయకత్వం కాంగ్రెస్ వైపు మొగ్గుచూపడం పార్టీకి బలం చేకూర్చుతుందా? అనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పారమిత హెరిటేజ్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):**
పారమిత హెరిటేజ్ పాఠశాలలో "చార్వి " పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకస్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో " చార్వి" అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చార్వి అనే అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అదుతే ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన నృత్యం, రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో ప్రకృతి,భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రకృతి, ప్రకృతిలోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింపబడిన నృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన జీవితంలో ఆనందాన్ని నింపుకుంటూ మన జీవన ప్రయాణాన్ని అందంగా, సుందరంగా మలచుకోవాలని తెలియజేశారు. ఈ వార్షికోత్సవ వేడుక విద్యార్థులకు ఒక అదుతేమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీక ృష?, సమన్వయ కర్తలు రవీంద్ర పాత్రో, భవానీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు , వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# విషపు ఆహారం తిని 76గొర్రెలు మృతి
**- 10 లక్షల వరకు నష్టపోయిన గొర్ల కాపరులు**






**మల్యాల, డిసెంబర్ 6,ప్రజా జ్యోతి:**
విషపు ఆహారం తిని దాదాపు 76 పైగా గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని రామన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల మండలం లోని రామన్నపేట గ్రామానికి చెందిన తడుక గంగన్న గొర్రెలు,దండిక మల్లేశం గొర్ల కాపరుల గొర్రెలను నూక పెళ్లి గ్రామ శివారులోని ఓ రైస్ మిల్ ప్రాంత పొలంలో మేపుతున్నారు.ఆ ప్రాంతంలో ముక్కిపోయిన బియ్యము పడి ఉండగా అవి బుక్కిన గొర్రెలు అస్వస్థకు గురయ్యాయి. గొర్ల కాపరు గమనించి పశువైద్యాధికారిని సంప్రదించగా విషపు ఆహారం తినడం వలన ఇలా జరిగిందని తెలిపాడు. చికిత్స అందించే లోపే శనివారం రాత్రి తడక గంగన్న 50 గొర్రెలు దండిక 26 గొర్రెలు పైగా మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. దాదాపు 10 లక్షల వరకు పైగా10 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు గొర్రెల కాపరులు తెలిపారు. అనుకోని సంఘటన వలన గొర్లు చనిపోవడంతో తాము ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తిన్నామని, ప్రభుత్వం ఆదుకోవాలని గొర్ల కాపరులు వేడుకుంటున్నారు.

**- గొర్ల కాపరులను ఆదుకుంటాం - గొర్ల కాపరులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం:**
రామన్నపేట గ్రామానికి చెందిన తాడుక గంగన్న,దండిక మల్లేశం గొర్ల కాపరులకు చెందిన 76 గొర్రెలు విషపు ఆహారం తిని మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గొర్ల కాపరుల కుటుంబాలను పరామర్శించారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఆర్థికంగా వారిని ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు.



## ప్రతిక్షణం మీకోసం పనిచేస్తా

### ప్రచారంలో దూసుకువెళ్తున్న భైర బ్రదర్స్

**కథలాపూర్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం చింతకుంట సర్పంచ్ అభ్యర్థిగా భైర మల్లేష్ యాదవ్ బరిలో ఉన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీర్వాదంతో గ్రామానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివ ృద్ధి పనులు చేసి ఉత్తమ గ్రామ పంచాయ తీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రతిక్షణం తమ సొంత ఇంటి బిడ్డగా అండగా ఉంటానని పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫుట్ బాల్ కు ఓటు వేయాలని ఓట్లర్లను అభ్యర్థిస్తూ ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. గతంలో ఆయన భార్య హేమలత మహిళా సర్పంచిగా నిరుపేద ప్రజలకు సేవలు అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిం చాలని, ప్రతిక్షణం ఊరికి అందుబాటులో ఉండి అభివ ృద్ధికి క ృషిచేస్తానని పేర్కొన్నారు. ఊరిలో ఏసమస్య వచ్చినా సొంత ఇంటి బిడ్డగా సైనికుడిగా ముందుంటానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఆయన వెంట కాటిపెల్లి భూమారెడ్డి, చెదలు సత్యనారాయణ, భైరదేవ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## గెలుపు బాటలో రాధాకృష్ణ

**కథలాపూర్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా అంబటి రాధ క ృష? గెలుపు బాటగా ప్రచారంలో దూసుకెళు ్నన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో సర్పంచ్ బరిలో ఉన్నారు. ఆదివారం స్థానికులతో కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామస్తులతో కలిసి వాడ వాడలా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివ ృద్ధి పనులు చేసి ఉత్తమ గ్రామ పంచాయ తీగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. అందుబాటులో ఉండి సేవ చేస్తానని ప్రజలకు భరోసా కల్పిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.



## కబడ్డీలో మహాత్మా జ్యోతిబాపూలే పూలే కళాశాల ఎల్లారెడ్డిపేట విద్యార్థులు

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ఎల్లారెడ్డిపేట విద్యార్థులు కబడ్డీ స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ అయ్యారు వారిని 6 ,7 ,8 తేదీలలో రాష్ట్రస్థాయిలో మహబూబ్నగర్ జిల్లాలోని జరిగే కబడ్డీ పోటీలను ఆడనున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హనుమంత రెడ్డి తెలిపారు .వారిని కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాగట్లపల్లి సర్పంచ్ ఏకగ్రీవం

### -కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెత్తెట్లా లస్మయ్య సర్పంచ్ గా ఎన్నికయ్యారు-ఆరు వార్డులు ఏకగ్రీవం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెత్తెట్లా లస్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి లస్మయ్య ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరు వార్డులకు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికైన వారికి శు భాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి నిస్వార్థంగా అభివృద్ధి చేసి చూపిస్తా

### -ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి -దుంపేట సర్పంచ్ అభ్యర్థి కాయితీ నాగరాజు



**కథలాపూర్, డిసెంబర్7(ప్రజాజ్యోతి):** గ్రామాభివ ృద్దే లక్ష్యంగా నిస్వార్థంగా మీకు సేవ చేసే భాగ్యం కల్పిస్తే దుంపేట గ్రామాన్ని అభివ ృద్ధి పథంలోకి తీసుకెళ్ళి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని దుంపేట సర్పంచ్ అభ్యర్థి కాయితీ నాగరాజు కోరారు. ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరుగు తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అభివ ృద్ధి, సంక్షేమం, ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ పునరుద్దరణ, విద్యుత్ సరఫరాపై ద ృష్టి అన్ని కూడళ్లలో హైమస్ లైట్లు, వీది దీపాలు, ప్రసిద్ధ దేవాలయం లక్ష్మీనరసింహస్వామి స్వామి దేవాలయం వద్ద లైటింగ్ ఏర్పాటు, సిసి కెమరాల ఏర్పాటు, తాగునీరు, ఆరోగ్యంపై ప్రత్యేక ద ృష్టి, ఉచిత ఆరోగ్య శిభిరాలు, ప్రభుత్వ విద్యపై ప్రత్యేక ద ృష్టి పాఠశాలను అభివ ృద్ధి చేయడం, గ్రం థాలయం ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నగదు. పారితోషికాలు, ఉచిత పుస్తకాలు, యువ తకు ఓపెన్ జిమ్. ఏర్పాటు, కుల సంఘా ల అభివ ృద్ధికి క ృషి, అర్హులైన ప్రతి కుటుం బానికి ప్రభుత్వ పథ కాలు అందేలా క ృషి, గ్రామ ప్రజల అవస రాలకు వైకుంఠ రథం ఏర్పాటు చేయడం, చొప్పదండి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకు రావడానికి క ృషి చేస్తా అన్నారు. దుంపేట ప్రజలందరు తమ బిడ్డగా, ఒక సేవకునిగా సేవ చేసే అవకాశం కల్పించాలని, అందరికి అందుబాటులో ఉంటు నిస్వార్థంగా పని చేస్తానన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన ఏకగ్రీవ వార్డు సభ్యులు



**జగిత్యాల అరసే, డిసెంబర్07, ప్రజజ్యోతి:** జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన పిట్ట పద్మ ,చందు ఒకటో వార్డ్ మెంబర్ గా మానుక లత రాములు నాలుగవ వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి జుంబర్తి శంకర్ రాజశేఖర్ రెడ్డి మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెవాలాల్ తండాలోని యెల్లమ్మ ఆలయంలో 4 సీసీ కెమెరాలను ప్రారంభించిన

### ఎస్ఐ సి.హెచ్. గణేష్

**ముస్తాబాద్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలంలోని సేవలాల్ తండాలో ఎల్లమ్మ టెంపుల్ వద్ద తె్రలు మద్ది గౌడ సంఘం సహకారం చే నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు నేరాలను నివారించే చర్యల్లో భాగంగా ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## చెక్కపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ ప్రచారం





**వేములవాడ,డిసెంబర్ 7: (ప్రజాజ్యోతి:)** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్. తనదైన శైలిలో, దూకుడుగా ప్రచారాన్ని నిర్వహించడంతో గ్రామంలో ఆయనకు అపూర్వ స్పందన లభిస్తోంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, పరిష్కార మార్గాలను వివరిస్తూ ఆయన ముందుకు సాగుతుండగా, గ్రామస్తులు స్వఛ్ఛందంగా తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నారు. ?తన ప్రచారంలో అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి. చెక్కపల్లి గ్రామం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపైనే ద ృష్టి సారించారు. గ్రామ సమస్యలు తీరాలంటే, గ్రామం అభివ ృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని ఆయన గ్రామస్తులను అభ్యర్థిస్తున్నారు.అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి .?చేపట్టిన ప్రచార కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వ ృద్ధులు, యువకులు, మహిళలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని, కాంగ్రెస్ అభ్యర్థికి జై కొట్టారు. ఈ అనూహ్య స్పందన చూస్తుంటే, చెక్కపల్లి సర్పంచ్ ఎన్నిక ఏకపక్షంగా ఉంగరం గుర్తు వైపు మొగ్గు చూపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి. ప్రచార దూకుడు, గ్రామస్తుల ఉధ ృత మద్దతుతో చెక్కపల్లి లో ఆయన విజయం నల్లేరుపై నడకే అని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి- ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 7( ప్రజాజ్యోతి):** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 1255, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1773లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్



పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కలెక్టర్ కు వివరించారు.

# బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించండి ,అన్ని నేనై పనులు చేస్తా**

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



**తంగళ్ళపల్లి,డిసెంబర్ 7 :(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తనవంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు.10, 11 ప్యాకేజీలను పూర్తి చేయించే బాధ్యతను తీసుకుని రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఏకగ్రీవంగా ఎన్నికైన బాలమల్లుపల్లె సర్పంచ్తో పాటు వివిధ గ్రామాల వార్డు అభ్యర్థులను కేకే మహేందర్ రెడ్డి సన్మానించారు.బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వమే న్యాయం చేసిందన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న మాటను నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కేకే పేర్కొన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, ఆమోదం కోసం పార్లమెంట్కు పంపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు.బీ ఆర్ఎస్,బీజేపీపార్టీలకు బీసీలసమస్యలుకనిపించలేదని,అన్యాయంజరిగినాప్రశ్నించలేకపోయాయని విమర్శించారు.నేరెళ్ల ఘటనలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చేసిన హింసకు గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే కారణమని కేకే ఆరోపించారు.ఇసుక దందా, భూ దందాలతో గులాబీ నేతలు కోట్లు కోయించుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు.రంగనాయక సాగర్ నీళ్లతో సిద్ధిపేట పచ్చగా మారిపోయినా, సిరిసిల్లకు సాగునీరు రాకపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమని అన్నారు.స్కీమ్లు పెట్టి స్కామ్లు స ృష్టించిన ఘనత కేసీఆర్, కేటీఆర్లదేనని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వమే హామీలు నెరవేర్చుతోంది,ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాపాలన అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదని కేకే తెలిపారు.ప్రజల ఆశ్వాసాల మేరకు ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు.చివరిగా, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బలమైన స్థానిక పాలనకు అవకాశం కల్పించాలని కెకె మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి

**చొప్పదండి డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 8వ తేదీ నుండి ఖమ్మంలో జరిగే స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ (అండర్ 17 ఇయర్స్) విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టుకు చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) విద్యార్థి బి. అభిమన్యు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు. ఈ సందర్భంగా



హెచ్ఎం, విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. క ృష? ను అభినందిస్తూ విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, ఎస్సీ హాస్టల్ సంక్షేమ అధికారి ఏ. సత్యనారాయణ, విద్యార్థులు రాష్ట్రస్థాయికి పోటీలకు వెళ్తున్న అభిమన్యు ను అభినందించారు.

# చిప్పలపల్లి బెల్ట్ షాప్పై దాడి.. మద్యం స్వాధీనం



**ముస్తాబాద్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ పోలీసు స్టేషన్ ఎస్ఐ గణేష్ సూచనల మేరకు చిప్పలపల్లి గ్రామంలో ఉన్న బెల్ట్ షాప్పై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నారాయణపురం చంద్రం వ్యక్తి వద్ద నుండి 10.440 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. చంద్రంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.బెల్ట్ షాప్లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు, కేసులు తప్పవని ఎస్ఐ గణేష్ హెచ్చరించారు.

# ఎస్ఎస్టీ చెక్ పోస్ట్ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**వేములవాడ డిసెంబర్ - 07 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలో క్షుణ?ంగా పరిశీలించాలని ఆదేశించారు.

# అర్నకొండ,రాగంపేట గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**చొప్పదండి, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ, రాగంపేట గ్రామాలలో పోలీసులు ఆదివారం ఫ్లాగ్మార్చ్ నిర్వహించారు. ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్క ఓటరు తమ ఓటు హక్కును స్వేఛగా వినయోగించుకోవాలని , అభ్యర్థులు ఎవరు కూడా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించకూడదని, ఎన్నిక లు అయ్యేవరకు 144 సెక్షన్ అమలులో ఉంటోంది కాబట్టి ఎవరు కూడా గుమికుడి ఉండొద్దని సూచించారు.ఎలక్షన్ లు ప్రశాంత వాతవరణం లో జరిగేటట్టు సహకరించాలని కోరారు.

## ఉత్తమ గాయకుణి? అభినందించిన కేంద్రమంత్రి



**చొప్పదండి, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రానికి చెందిన ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్యను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు. కరీంనగర్ లోని త్రిశక్తి ఆలయంలో గురుస్వామి పరమేశ్వర స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా హనుమాన్ భజన మండలి సభ్యుడు ,ఉత్తమ గాయకుడు లచ్చయ్య ఆలపించిన “అయోధ్య రామ మందిరం...” గీతాన్ని పాడి భక్తులను అలరించారు.

## చిన్ననాటి మిత్రుల ఘన సన్మానం




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 7( ప్రజాజ్యోతి):**
డబ్ల్యు జె ఐ (వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా) కరీంనగర్ జిల్లా శాఖ కోశాధికారిగా ఇటీవల నియామకమైన పాత్రికేయుడు చిట్టిమల్ల మహేందర్ను చిన్ననాటి మిత్రులు ఆదివారం పుష్పగుఛరే అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోసంతోష్, శ్రీనివాస్, యాకూబ్, సత్యం, ఆంజనేయులు పలువురు మిత్రులు పాల్గొన్నారు.

## ఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



**గోదావరిఖని , డిసెంబర్ 7(ప్రజా జ్యోతి):**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా దేవరనేని మాధవరావు,గడ్డం శ్యామ్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం గోదావరిఖనిప్రెస్‌క్లబ్‌లోజరిగినసర్వసభ్యసమావేశంలోప్రెస్‌క్లబ్‌నూతనకార్యవర్గాన్నిఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగాతగరపుశంకర్,ఇజ్జగిరిసమ్మయ్య,నిట్టూరుజీవన్‌బాబు,సుధాకర్‌రావు,కె. ఎస్. వాసు,కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్,సంయుక్త కార్యదర్శులుగా పైడాకుల బిక్షపతి,మామిడి కుమారస్వామి,మామిడి అశోక్,సురభి శ్రీధర్,ఆర్గనైజ్‌సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి,కార్యవర్గసభ్యులుగా దయానంద్ గాంధీ,కోలేటి భాస్కర్,రాం శంకర్,రాందేని సదానందం,పి. కిశోర్ యాదవ్,మాటేటిశ్రీనివాస్,కోలలక్ష్మణ్,చింతిరెడ్డి,కొండార్‌రెడ్డి,జి. రవీందర్,పూసాలశ్రీధర్,కె. మనోహర్‌రెడ్డి,వడ్డెపల్లిదినేష్,తిరుపతి,బొల్లంమధుబాబు,మూలశంకర్,వరుణ్,రంగు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందరరేగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఔన్నత్యాన్ని పెంపొందిస్తూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రధాన అధికారిగా అల్లంకి లచ్చయ్య,సహా అధికారులుగా పాలకుర్తి విజయ్ కుమార్,మ్యాజిక్ రాజా వ్యవహరించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు జక్కం మారుతి,జక్కంసత్యనారాయణ,మాదాసురామమూర్తి,ఎం. వంశీ,రవీందర్ రెడ్డి,పూదరి కుమార్,పందిళ్ళ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల సందర్భంగా పతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఎన్నికల నియమవళిపై పోలీస్ అధికారులు గ్రామాలు పర్యటిస్తూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు**

**శాంతియుత ఎన్నికల కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధం**

**ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే మాటాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఐపీఎస్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):**
స్వేఛ్ఛాయుతంగా, శాంతియుతంగా పంచాయతీ ఎన్నికలు జరిగేందుకు,ప్రతి ఓటరు నిరరేయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల,ఎన్నికల నియమవళిపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు పోలీసు యంత్రాంగం గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకం అవుతూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేఛ్ఛాయుతవాతావరణంలోఓటుహక్కునువినియోగించుకోవాలని ఎస్పీ గారు కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో మూడు విడతల్లో గ్రామ పంచాయితీఎన్నికలనుప్రశాంత,శాంతియుతవాతావరణంలో,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,ప్రజలు భయాందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేఛరేయూత వాతావరణంలో వినియోగించుకునేందుకుఅన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని,ఎన్నికలనుశాంతియుతవాతావరణంనిర్వహించేందుకు ౦800మందిపోలీస్‌సిబ్బందిసంసిద్ధంగాఉన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన, రెచ్చగొట్టే మాటాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎన్నికల నియమావళి ప్రకారంచట్టరీత్యాకఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత




**హుజూరాబాద్, డిసెంబర్ 07, ప్రజా జ్యోతి :**
పట్టణ సమీపంలోని కరీనంగర్ రోడ్డులో గల వీరజంనేయ ట్రేడర్స్(శ్రీలక్ష్మి రైస్ మిల్లు)లో అక్రమంగా నిల్వ ఉంచిన 345 క్వింటాళ్ల 65 కిలోల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై విజిలెన్స్ ఎనోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. శ్రీ లక్ష్మీ రైస్ మిల్లులో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడి చేసి రేషన్ బియ్యం, రెండు ఆటో లను సీజ్ చేశారు. చిగురుమామిడి మండలం కొండాపూర్, బొమ్మనపల్లి గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు రేషన్ బియ్యాన్ని సేకరించి హుజురాబాద్ పట్టణంలోని శ్రీలక్ష్మి రైస్ మిల్లులో దిగుమతి చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు. సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించి హుజూరాబాద్ ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలించారు. మిల్లు యజమానిపై 6 ఏ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై అధికారులు ఓ ఎస్ డి ప్రభాకర్, ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి, టాస్క్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, ఎస్సై జంపయ్య, కానిస్టేబుళు ళ్ శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రా మారథాన్ రన్ లో పాల్గొన్న ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ అనిల్ యాదవ్







**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):**
రాజస్థాన్ జైసల్మేర్ నుండి లాంగెవాలా వరకు నిర్వహించిన ది బోర్డర్ రన్ 2025 100 కిలోమీటర్ల అంతర్జాతీయ ప్రమాణాల అల్ట్రా మారథాన్ రన్‌లో పాల్గొన్న జిల్లాకు చెందిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ అనిల్ యాదవ్. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎడారి ప్రాంతంలోని వేడి%--%చలి తీవ్రత, ఎత్తైన ఇసుక టేకులు వంటి సవాళ్ల మధ్య 100 కిలోమీటర్ల పొడవున సాగిన ఈ రన్‌లో పాల్గొని 14 గంటల్లో పూర్తి చేసి కానిస్టేబుల్ అనిల్ యాదవ్ అపారమైన ధైర్యసాహసాలు, శారీరక%--%మానసిక దృఢతను ప్రదర్శించారు. ప్రజాసేవలో ఉంటూనే ఇటువంటి అల్ట్రా మారథాన్ ఈవెంట్లలో పాల్గొనడం ద్వారా ఫోర్స్‌లోని యువ సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన అనిల్ కు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ గారు మరియు అధికారులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి జిల్లా,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అమెరికా కేంటకి యూనివర్సిటీ నుండి ఎంఎస్ పీజీ పట్టాపొందిన నూకలమర్రి విద్యార్థిని



**వేములవాడ డిసెంబర్ 7 ప్రజాజ్యోతి:** ఉన్నత చదువులు కొరకు వెళ్ళి యంఎస్ పూర్తి చేసి ఇ క యు కేంటకియూనివర్సిటీ అమెరికా వారినుండి పీజీ పట్టా అందుకున్న తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన సోమినేని బాలు రమచిన్న కుమార్తె సుమన యంఎస్ పట్టా అందుకోవడంఅభినందనీయంపల్లెటూరునూకలమర్రి మధ్యతరగతి వ్యవసాయకుటుంబంనుండి సుమన చదవు బోయినపల్లిలోనిమోడల్ స్కూల్ లో 10 జి పి ఏసాధించిన తర్వాత బాసర %ఱఱఱ౦% లో బిటెక్ కంప్యూటర్ సైన్స్ 1 ర్యాంక్ ఉత్తమ ఫలితం సాధించిన సుమన ఉన్నత చదవు కొరకు %మీూ% చేయదానికి %ఖూూ% వెళ్లి 2%ముతీం% లో పూర్తి చేసి డిసెంబర్ 5న కెంటకీయూనివర్సిటీ నుండి పీజీ గ్రాడ్యుయేషన్ లో డిగ్రీ పట్టా అందుకున్న సందర్భంగా సుమన పేరెంట్స్ సోమినేని బాలు రమ ఆనందం వ్యక్తం చేయుచున్నారు బాలు స్నేహితులు అభినందనలు తెలుపుతున్నారు వ్యవసాయం చేసుకుంటూ చిన్న కూతురు ను కష్టపడి చదివించి చాల మంది కి బాలురమఆదర్శముగానిలుస్తున్నారు

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

**సేవకుడై అభివృద్ధి చేసి చూపిస్తాఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించలని అభ్యర్థన**

**ఓటర్లను అభ్యర్థిస్తున్న నాంసాని అనిత సమ్మయ్య**

**ముత్తారం,డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నాంసాని అనిత సమ్మయ్య ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనిత సమ్మయ్య గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని, ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు సేవలందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా పనిచేస్తానని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.గ్రామానికి వచ్చేనిధులతో అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని మీకు మాటిస్తున్నానని గ్రామ ప్రజలకు



తెలుపుతూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతూ భారీగా మహిళలతో ప్రచారం నిర్వహిస్తు అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

# అక్రమంగా మొరం రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్ రిమాండ్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ %ఖ%. క ృష? మాట్లాడుతూ తేది 07-12-2025 రోజున ఉదయం అందాదా 01.00 గంటల సమయంలో ఎల్లారెడ్డిపేట మండలం లోని పోతిరెడ్డి పల్లె గ్రామ ప్రభుత్వ స్థలం నుండి దొంగ తనంగా ఒక టిప్పర్ లో మొరం నింపుకొని అక్రమంగా తరలిస్తున్నా వ్యక్తులు పోతిరెడ్డి పల్లె నుండి సిరిసిల్ల కి వస్తుండగా పెద్దూరు బస్ స్టాండు వద్ద పోలీసువారు అట్టి టిప్పర్ ను ఆపి రవాణా చేయుటకు సంబందిత పత్రాలను అడుగా వారు ఎటువంటి పత్రాలను చుపించానందున వారిని పట్టుకొని



విచారించగా నిందితులు అయినా గత కొంత కాలంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా మట్టి, మొరం ను ఎల్లారెడ్డిపేట మండలం లోని పోతిరెడ్డి పల్లె గ్రామ ప్రభుత్వ స్థలం నుండి తెస్తు సిరిసిల్ల లో అవసరం ఉన్న వారికి దొంగతనంగా అమ్ముతూ లాభాలు పొందుతున్నామని బొల్లి ప్రవీణ్, మామిండ్ల జగన్ తెలుపగా వారిని మొరం టిప్పర్ తో యుక్తంగా పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేసుకొని రిమాండుకి పంపనైనదని తెలిపినారు .

# రాజాపూర్ భూ నిర్వాసిత గ్రామ ప్రజలకు కాంగ్రెస్ తోనే సంపూర్ణ న్యాయం

**- సర్పంచ్ అభ్యర్థి పుల్లెల కొమురయ్య విజయంతోనే సాధ్యం - మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**



**రామగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** సింగరేణి భూ నిర్వాసిత గ్రామమైన రాజాపూర్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పునరావాస సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. ఆదివారం రాజాపూర్ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుల్లెల కొమురయ్యకు మద్దతుగా గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించిన ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబానికి సింగరేణి ఇప్పటికే సర్వే చేసి ఇండ్లకు నెంబర్లను కేటాయించిందని, పునరావాసంలో ఆర్ ఆర్ ప్యాకేజీ అమలు బాధ్యతను స్వయంగా మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లెల కొమురయ్యకు అప్పగించారన్నారు. ఆర్ ఆర్ ప్యాకేజీ అమలులో ఎలాంటి అవినీతి, అన్యాయం జరగకుండా చూడడమే కాకుండా, భూ నిర్వాసితులకు అన్ని హక్కులు, ప్రయోజనాలు నిర్ధారించేందుకు కొమురయ్య ముందుండి క ృషి చేస్తారని ఆయన తెలిపారు. స్థానిక ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు కాంగ్రెస్ మాత్రమే కంకణం కట్టుకుందని, అందుకోసం పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ ప్రజలు నమ్మి గెలిపిస్తే, పునరావాసంలో ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పర్యవేక్షిస్తారని తొట్ల తిరుపతి యాదవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు బండారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమల కొండ సత్తయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం రోజు ఉదయం తెల్లవారుజామున మ ృతి చెందాడు .ఈనెల మూడవ తేదీన బుధవారం రోజున సత్తయ్య కు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాల తో చికిత్స పొందుతూ మ ృతి చెందినాడు. రాజన్నపేట గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అక్రమమద్యం పట్టివేతకేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్ల పెల్లికి చెందిన షేక్ మౌలానా తన కిరణ షాప్ లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారం అందుకుని మూడు లీటర్ల మద్యము బాటిల్లు 2838 రూపాయల విలువ గల మద్యాన్ని స్వాధీనం పరచుకొని షేక్ మౌలానా పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# జవహర్ నవోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**చొప్పదండి, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** జవహర్ నవోదయ విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తమకు, విద్యాలయానికి ఉన్న ఆత్మీయ, అనుబంధ, మధురస్మ ృతులను విద్యార్థులతో పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసుకొని నవోదయ విద్యాలయాభివ ృద్ధికి తోడ్పడనున్నట్లు చెప్పారు. 300 ప్లాస్టిక్ కుర్చీలు, ఎలక్ట్రానిక్ వీల్ చైర్, మెగా మెడికల్ క్యాంప్, బ్రాడ్బ్యాండ్ కనెక్షన్, 1000 లీటర్ల మినరల్ వాటర్ ప్లాంట్, విద్యాలయంలో సిసి రోడ్డుకు ఎమ్మెల్యే తో కలిసి క ృషి, నవోదయ వెబ్సైట్ ఏర్పాటు తదితర లక్ష్యాలుగా పేర్కొన్నారు. ప్రిన్సిపల్ కె.బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 1986లో ఏర్పాటు అయిన నవోదయ విద్యాలయాలు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చాయని, దీనికి పూర్వ విద్యార్థులే నిదర్శనమని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కె.వి.ఎన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మధు క ృష?, ట్రెజరర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నపూర్ సర్పంచ్ గా పొట్టవతిని సతీష్ ఏకగ్రీవ ఎన్నిక

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన సర్పంచ్ వార్డు ,సభ్యులు**

**జగిత్యాల రూరల్, డిసెంబర్07, ప్రజాజ్యోతి:**జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పొట్టవత్తిని సతీష్,వార్డు సభ్యులు కొత్తపెల్లి ప్రశాంత్,సందిలా పద్మ ,సంకోజీ వర?వి,కొంగరి లక్ష్మినర్సు,పురాణం మోహన్,నక్క శేఖర్, తాలూకా మంజుల,మెరుగు శరత్ లు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా సతీష్‌కు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



# కోరుట్ల సర్కిల్ పరిధిలో భారీ ఫ్లాగ్-మార్చ్

- శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలీసులు సిద్ధం
- కోరుట్ల సీఐ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్
- ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన పోలీసు యంత్రాంగం



**కోరుట్ల, డిసెంబర్ 7 ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా శాంతియుత వాతావరణంలో సాగేందుకు కోరుట్ల సర్కిల్ పోలీస్ శాఖ భారీ ఎత్తున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సర్కిల్‌కు చెందిన ఎస్సైలు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాగులపేట, సాంగెం, మొహన్‌రావుపేట్, చిన్నమెట్‌పల్లి, మధాపూర్ గ్రామాల ప్రధాన వీధులలో పోలీసులు శక్తివంతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతా నమ్మకం కల్పించారు. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతి ఎన్నికలు పూర్తిగా శాంతియుత, నిష్పక్షపాత వాతావరణంలో జరగాలని మా ప్రధాన లక్ష్యం. ఎవరు చట్టం చేతిలోకి తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు, యువత, అభ్యర్థులు ప్రతిభావంతంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరుతున్నాంఅని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని, అనధికార ర్యాలీలు, వాహన ర్యాలీలు, మద్యం పంపిణీ, డబ్బు పంచడం వంటి అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి, కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అజర్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ప్రారంభం

- కోరుట్లలో సీఐ సురేష్ బాబు చేతుల మీదుగా ఆరంభ బంతి





**కోరుట్ల డిసెంబర్ 07 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో యువత భారీగా ఎదురుచూస్తున్న అజర్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు ప్రధాన అతిథిగా హాజరై ఆరంభ బంతి వేయడం ద్వారా మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, క్రీడలు యువతను సరైన దారి పట్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం యువతను దారితప్పించే గంజాయి మరియు మత్తుపదార్థాల వినియోగం పై అవగాహన కల్పించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం. అజర్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ వంటి టోర్నమెంట్లు యువతను ఆరోగ్యకరమైన మార్గంలో నడిపించే వేదికలు. గంజాయి నిర్మూలనపై సమాజం మొత్తం ఒకటిగా కట్టుబడి పని చేయాలి అని పిలుపునిచ్చారు. ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, యువతలో పెరుగుతున్న మత్తు వ్యసనాలపై ఆందోళన వ్యక్తం చేశారు. క్రికెట్ ద్వారా ఒక గ్రామం, ఒక పట్టణం, ఒక జిల్లాలో మార్పు మొదలవుతుంది. క్రీడలతో యువత మానసికంగా బలపడుతుంది. గంజాయి నిర్మూలనపై మా పోలీస్ శాఖ కఠినంగా చర్యలు కొనసాగిస్తోంది. యువత కూడా తమ భవిష్యత్తు కోసం ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలిఅని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్థానిక యువత ప్రతిభను వెలికితీయడంలో అజర్ భాయ్ తీసుకుంటున్న కృషిని అభినందించారు. క్రీడలు అంటే కేవలం వినోదం కాదు, అవి ఒక అనుశాసనం. ఇలాంటి టోర్నమెంట్లు కోరుట్లలో యువ శక్తిని కలుపుతున్నాయి. అజర్ భాయ్,ఇలాంటి మంచి కార్యక్రమాలు కొనసాగించాలని ప్రెస్ క్లబ్ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత అక్బరుద్దీన్, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీరాజం, కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ, ప్రజాజ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ, సామాజిక కార్యకర్త రియాజుద్దీన్‌స్థానిక క్రీడాభిమానులు, యువత, పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు ఉత్సాహంగా వీక్షించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొత్తంగా, గంజాయి నిర్మూలన సందేశంతో ప్రారంభమైన ఈ క్రీడా వేడుక కోరుట్లలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అభివృద్ధి చేశాను ఆదరించి మరొక్క అవకాశం ఇవ్వండి

గంభీర్పూర్ సర్పంచ్ అభ్యర్థి పోతూ శేఖర్



**కథలాపూర్, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి) :** గంభీర్పూర్ సర్పంచుగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తమకు మరొక్క అవ కాశం ఇవ్వడం ద్వారా గ్రామంలో పూర్తిస్థాయి సమస్యలు పరి ష్కారం చేసి ఆదర్శ గ్రామంగా నిలుపుతామని గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోతూ శేఖర్ ఓటర్లను కోరారు. ఆదివారం గ్రామంలోని పలు వీధుల్లో తన లేడీ పర్సు గుర్తు కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి లేడీ పర్సు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. గత ఐదు సంవత్సరాల పాలనలో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం త్రాగునీటి సౌకర్యం, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టామని పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సహకారంతో అర్హులందరికీ పింఛన్లు మంజూరు, రేషన్ కార్డులు మంజూరు చేయించి పేద ప్రజలను ఆదుకున్నామని మరొక్క అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేసి రుణం తీర్చుకుంటామని పోతూ శేఖర్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామంలోని మహిళలు వృద్ధులు యువకులను కలుస్తూ శేఖర్ తమ ప్రచారాన్ని నిర్వహించారు.

# గత అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- తాండ్రియాల సర్పంచ్ అభ్యర్థి గడిల లక్ష్మీ గంగాప్రసాద్



**కథలాపూర్, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి):** తాండ్రియాల గ్రామంలో గతం లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి గడిల లక్ష్మీ గంగాప్రసాద్ కోరారు. గతంలో తాను చేసిన అభి వృద్ధి పనులను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించి అభివృద్ధికి అడుగులు వేశామన్నారు. కరోనా కష్టకాలంలో తాత్కాలిక క్వారంటైన్ సెంటర్లు, కరోనా బాధితులకు అండగా నిలిచామని, కరోనాతో మృతి చెందిన వారి దహన సంస్కరణలు, రోడ్డు వెడల్పుకు అభివృద్ధి, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును నిర్మాణం, వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధిని గుర్తించి ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే వెంకటేశ్వరస్వామి టెంపుల్ పనులు పూర్తి చేసి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఆదరించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఆ గ్రామం- ఏకగ్రీవం

**కొడిమ్యాల,డిసెంబర్ 07,(ప్రజాజ్యోతి):** మండలంలో ఎన్నికల వేడి పెరుగుతున్న తరుణంలో ఒక గ్రామం మాత్రం ఏకగ్రీవానికి మొగ్గు చూపింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతలపల్లి గ్రామంలో జరిగే పంచాయతీ ఎన్నికలు ఈసారి పోటీ లేకుండానే సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా ఎలుకపల్లి సుమలత,ఉపసర్పంచ్ గా సంగ రాధ,వార్డు సభ్యులందరు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. అభ్యర్థుల మధ్య విభేదాలు లేకుండా గ్రామం మొత్తం ఒకే అభిప్రాయంతో నిర?యం తీసుకోవడం ప్రత్యేకంగా మారింది. ఎన్నికల హడావిడి మధ్య చింతల్లపల్లి గ్రామం ప్రశాంతంగా ఏకతాభావానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామం అభివృద్ధి దిశగా ఐక్యతతో ముందుకు సాగుతుందనే సంకేతంగా చూస్తున్నారు ప్రజలు.




# విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

- సీజీఆర్ఎఫ్ చైర్పర్సన్ ఎరుకల నారాయణ



**మల్లాపూర్ డిసెంబర్ 07,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలకేంద్రంలో విద్యుత్ వినియోగదారుల కోసం సమస్యల పరిష్కార వేదిక ఈ నెల 9వ తేదీ (మంగళవారం) నిర్వహించబడనుందని అధికారులు తెలిపారు. మల్లాపూర్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో ఉదయం10.30 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ వేదికలో వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా అధికారులకు వివరించే అవకాశం ఉండనుంది. అందులో మీటర్ల లోపాలు,వోల్టేజ్ సమస్యలు,బిల్లింగ్ ఇబ్బందులు,లైన్ సమస్యలు వంటి అంశాలను స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకోనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార ఫోరం(సీజీఆర్ఎఫ్)చైర్పర్సన్ఎరుకలనారాయణతెలిపారు. మల్లాపూర్‌సబ్ డివిజన్‌పరిధిలోనిమల్లాపూర్,రాఘవపేట్,ఇబ్రహీంపట్నం,మేడిపల్లి వెస్ట్ సెక్షన్ పరిధిలో వచ్చిన వినియోగదారులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వినియోగదారులు తమ ఇబ్బందులను నేరుగా వివరించి త్వరిత పరిష్కారం పొందేందుకు ఈ వేదికను ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# అబాకస్ కాంపిటీషన్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన డార్విన్ స్కూల్ విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ సమ్మిరెడ్డి**

**చిగురుమామిడి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):** జిల్లాస్థాయిలో జరిగిన అబాకాస్ పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం అభినందనీయమని డార్విన్ స్కూల్ ప్రిన్సిపాల్ కొంపెల్లి సమ్మిరెడ్డి విద్యార్థులను అభినందించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి అబాకస్ కాంపిటీషన్ లో చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డార్విన్ స్కూల్ విద్యార్థిని పీ సామాన్విత (జూనియర్ లెవెల్2) స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ అయినట్లు డార్విన్ స్కూల్ ప్రిన్సిపాల్ కోంపెల్లి సమ్మిరెడ్డి తెలిపారు. జిల్లాస్థాయిలో రాణించిన విద్యార్థులను డార్విన్ స్కూల్ ప్రిన్సిపల్ సమ్మిరెడ్డి,కరస్పాండెంట్ దమయంతి,ఉపాధ్యాయులు పత్తెం



జ్యోతి,పోటు మౌనిక రెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు.

# కెపిఎస్ టాలెంట్ ఎంకరేజ్మెంట్ ఎగ్జామ్ 2026 డిసెంబర్ 14నవిద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి

**కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి ):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కోట పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో కోట టాలెంట్ ఎంకరేజ్మెంట్ ఎగ్జామ్%--%2026 ఈనెల డిసెంబర్ 14న నిర్వహించనున్నట్లు స్కూల్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి ఆదివారం వెల్లడించారు. దీనికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనవచ్చునని తెలిపారు. ప్రస్తుత తరగతి సిలబస్ ఆధారంగా పరీక్ష నిర్వహించబడుతుందని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అప్ టు 100% స్కాలర్షిప్ తో పాటు పూర్తిగా ఉచిత విద్య అందించనున్నట్టు డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. అదనంగా, ఐఐటి%--%జేఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు ఆరవ తరగతి నుంచే ప్రత్యక్ష శిక్షణ కల్పించనున్నట్లు వెల్లడించారు. ఒక ఎకరం నర విస్తీర?ంలో ఉన్న విశాలమైన క్యాంపస్, ఏసీ డిజిటల్ క్లాస్రూమ్స్, ప్రతి తరగతిలో పరిమిత విద్యార్థులు, అత్యాధునిక




ల్యాబ్స్, లైబ్రరీ వంటి అత్యుత్తమ సౌకర్యాలను స్కూల్ కలిగి ఉందని వివరించారు. ఎంజీ షోరూం పక్కన, జగిత్యాల రోడ్, రేకుర్తిలో గల కోట పబ్లిక్ స్కూల్లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ డి. అంజిరెడ్డి కోరారు.

# కేషన్ పల్లి గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

**అభివృద్ధి చేసి చూపిస్తా తాత బాలు స్వప్న**

**ముత్తారం,డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** మండలంలోని కేసనపల్లి గ్రామ సర్పంచ్ పోటీలో తాత స్వప్న బాలు ప్రచారంలో దూసుకుపోతు ఎన్నికల ప్రచారంలో గెలుపే లక్ష్యంగా ఓట్లు అభ్యర్థిస్తున్న తాత స్వప్న బాలు గ్రామంలో జోరుగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఓట్లు అడుగుతున్నారు గ్రామ ప్రజలతో అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని, ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు సేవలందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని,మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని గ్రామానికి వచ్చేనిధులతో అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని మాటిస్తు గ్రామ ప్రజలకు ఉంగరం



గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహిస్తు గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు..

# పదోన్నతిపై కలెక్టరేట్ అడ్మిన్ ఆఫీసర్ గా నియమితులైన బండి ప్రకాష్‌కు అభినందనలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో కొత్తగా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమితులైన బండి ప్రకాష్ ను తెలంగాణ ఎస్సీ%--%ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ "పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రంగంలో బండి ప్రకాష్ సేవలు ఆదర్శప్రాయమైనవి. జిల్లా పరిపాలనలో పారదర్శకత, సామాజిక న్యాయం, సేవా భావం మరింత బలపడాలని ఆశిస్తున్నాము" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో పెద్ద పదవులు, మరెన్నో బాధ్యతలు అధిరోహించాలనే మా ఆకాంక్ష" అని అన్నారు.



# గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా

**ధర్మారం సర్పంచ్ అభ్యర్థి శ్రీరాముల బాబు**

**కోనరావుపేట:డిసెంబర్.07 ( ప్రజా జ్యోతి):** సర్పంచ్ గా గెలిపిస్తే ధర్మారం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని, అవినీతి లేని సమాజం కోసం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి శ్రీరాముల బాబు తెలిపారు. ఆదివారం గ్రామంలో ఇంటింటా లేడీ పర్సు గుర్తును బ్యాలెట్ పత్రంలో చూపిస్తూ ఓటును అభ్యర్థించి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భారీ స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలుకుతున్నారు. లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. రైతులకు సాగునీటి కోసం రిజర్వాయర్ కాల్వల పనుల చేపట్టేలా కృషి చేస్తానన్నారు. మల్కాపేట రిజర్వాయర్ లో పరిహారం అందని భూ నిర్వాసితులకు పరిహారం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. బ్యాలెట్ నం.5 లోని లేడీ పర్సుగుర్తుకుఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో గ్రామస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటా ప్రచారం కొనసాగించారు.






# దేవునిపై ఓటుకై ప్రమాణాలు చేపిస్తే ఎలక్షన్ ఉల్లంఘనలకు దారి తీస్తుంది

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి ):** పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో లోకల్ బాడీ ఎలక్షన్లకు సంబంధించి ఎవరైనా మద్యం కానీ డబ్బు కానీ లేదా ప్రమాణాలు చేయించడం కానీ అలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేస్తే సెక్షన్ 1951 యాక్ట్ ప్రకారం ఎలక్షన్ కమిషన్ వద్దకి తీసుకెళ్తే దాని వలన అ వ్యక్తి నామినేషన్ అనేది రద్దు అవుతుంది. ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేయకుండా ప్రజాస్వామ్యంలోని హక్కులను స్వేఛగా వినియోగించుకోండి.

# కోరుట్లలో దారుణం

**- అదనపు కట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య**

**కోరుట్ల,డిసెంబర్ 07 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో అదనపు కట్నం కోసం జరిగిన వేధింపులు మరో ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. అలమయ్యగుట్టకు చెందిన ఆడెపు రచన (28) ఆత్మహత్యాయత్నంలో మ ృత్యువాత పడింది. ఐదేళ్ల క్రితం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన జోగ రాజేష్‌తో ఆమెకి వివాహమైంది. వివాహ సమయంలో తులం నర బంగారం, లక్ష రూపాయలు వరకట్నంగా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దంపతులకు ఐదేళ్ల కుమార్తె అక్షర ఉంది. వివాహానంతరం భర్త రాజేష్‌తో పాటు అత్త దేవక్క, మామ దుబ్బయ్య, ఆడబిడ్డ మమత, ఆమె భర్త వాసం రాజు కలిసి అదనపు మూడు లక్షలు తీసుకురావాలని రచనను తరచూ శారీరకంగా, మానసికంగా వేధించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో కొంతకాలంగా ఆమె తల్లి ఇంట్లోనే ఉంటూ వస్తోంది. డిసెంబర్ 1న అత్తగారింటికి వెళ్లిన రచనను, డబ్బులు తీసుకురాకపోతే ఇంట్లోకి అనుమతి లేదంటూ ఐదుగురు కలిసి దురాషలాడి, దాడి చేసి బయటకు తోసేశారని కుటుంబ సభ్యుల ఫిర్యాదులో పేర్కొన్నారు. తరచూ జరుగుతున్న అవమానాలు తట్టుకోలేక డిసెంబర్ 6 ఉదయం 10.30 గంటలకు కోరుట్లలో మిత్రుడు ప్రభాకర్ రావుకు చెందిన బావిలో దూకి రచన ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వేధింపులు భరించలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందాని మ ృతురాలి తండ్రి ఆడెపు రవి ఫిర్యాదు మేరకు భర్త, అత్తామామలు సహా మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి తెలిపారు.

# క్రీడాకారులను తయారు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**- మినిస్టేడియాల మాటమరిచిన ప్రభుత్వం-ఖేలో ఇండియాతో ప్రతిభగల క్రీడాకారులు**

**- బిజెపి క్రికెట్ ట్రోఫీ ముగింపుసభలో కర్రె సంజీవరెడ్డి**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి):** మారుమూల పల్లెల్లో ఉన్న ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చి ఖేలో ఇండియా పేరుతో వారిచేత పతకాల పంట పండించడంలో భారత ప్రధాని నరేంద్రమోదీ అదుతే ఫలితాలు రాబడుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు, టౌర్నమెంట్ ఆర్గనైజర్ బెజ్జంకి దిలీప్ కుమార్ నేత ృత్వంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన పలువురు బిజెపి సీనియర్ నాయకుల స్మారకార్థం గత నెలరోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టౌర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ సభకు హాజరైన సంజీవరెడ్డి మాట్లాడుతూ, కులమతాలను పక్కనపెట్టి కలిసి ఉండటంలో క్రీడలు దోహదపడుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాణ్యమైన క్రీడాకారులను తయారుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలం అయ్యిందని విమర్శించారు. ప్రతీ జిల్లాలో సకల హంగులతో మిని స్టేడియం నిర్మిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేక చతికల పడిందని ఎద్దేవా చేశారు. ఇదే స్ఫూర్తితో క్రీడాకారులు రాణించి పెద్దపల్లి పేరును జాతీయ స్థాయికి చేర్చాలని పిలుపునిచ్చారు. **కోర్టును తరలించడం సిగ్గుచేటు..**న్యాయవాదులకు, కక్షిదారులకు, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కోర్టును ఊరికి అవతల నిర్మించడాన్ని సంజీవరెడ్డి తప్పుబట్టారు. ఎవరికి మేలు చేయడం కొరకు రాఘవాపూర్ గుట్టల వద్ద స్థలం నిర?యించారో చెప్పాలని ఎమ్మెల్యేని ప్రశ్నించారు.



న్యాయవాదుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతున్నా, వాటిని పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించడం పట్ల సంజీవరెడ్డి మండిపడ్డారు. **విజేత జట్టుకు రూ. 50వేలు..**టౌర్నమెంటు ఫైనల్ మ్యాచులో పెద్దపల్లి-గోదావరిఖని జట్ల మద్య ఆసక్తికర పోరు నడిచింది. చివరకు పెద్దపల్లి జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు రూ. 50వేలు, రన్నరప్ జట్టుకు రూ. 25వేల నగదు పారితోషకంతో పాటు ట్రోఫీ అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీన్ కుమార్, సౌదారి మహేందర్, శివంగారి సతీష్, రాధాస్వామి, రామగిరి అఖిల్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఠాకూర్ సాయి సతీష్ సింగ్, గౌస్ పాషా, శివంగారి రాజేష్, దేవనంది శ్రావన్, సందీప్, రుమాన్, జునైద్, పెంచాల సంతోష్, దిలీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధృఢత్వం లభిస్తుంది

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధ్రుఢత్వం లభిస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మొదటి రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంగ్ ఫూ చాంపియన్షిప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక ద ృఢత్వం లభిస్తుందనీ తెలిపారు.మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.కరాటే కుంపు పోటీలు కూడా విద్యార్థులను రాణించాలని కోరారు జీవితంలో వచ్చే ఆటుపోట్లను ఎదిరించే విధంగా శక్తి సామర్థ్యాన్ని పెంపొందించేల దోతపడతాయని కోరారు అలాగే మానసికఉల్లాసంశరీరకద్రత్వం లభిస్తుందని తెలిపారు.ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు..గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.



# గురువుకు మద్దతుగా శిష్యులు



**కోనరావుపేట:డిసెంబర్.07( ప్రజా జ్యోతి):** విద్యను భోదించిన గురువుకు శిష్యులు మద్దతు నిలిచారు కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో తీగాల వేంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాలు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. తర్వాత ఓ కళాశాలలో అధ్యాపాకులుగా విధులు నిర్వహించాడు. ఈ సందరరేగా క్రమంలో గత రెండు మూడు సంవత్సరాలుగా నిస్వార్థంగా గ్రామంలోనే ఉంటూ గ్రామానికి తనకు తోచిన విధంగా సేవలందింస్తున్నాడు. రోజు వారిగా మంచినీటి నల్లాలను సమయానికి అనుగుణంగా తిప్పుతూ గ్రామస్తులుకు మంచినీళ్లను పెడుతున్నాడు. ఇక  పేద విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ పాఠాలను భోదిస్తున్నాడు. దీంతో గతంలో నిస్వార్థంగా గ్రామానికి తన సేవలు అందించిన అనుభవం ఉండడం,మరో వైపు ఇటీవల వెలువడిన సర్పంచ్ రిజర్వేషన్ అనుకులంగా రావడంతో వేంకటేశ్వర్లు బరిలో నిలిచారు. దీంతో జనరల్ కేటగిరి రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.దీంతో ఆయనకు పోటీగా మరో ముగ్గరు అభ్యర్థులు పోటీలో నిలిచారు. తమ గురువు పోటీలో నిలుచున్నరాని తెలుసుకున్న పూర్వ విద్యార్థులంతా గ్రామానికి చేరుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.దీంతో గ్రామమంతా విద్యార్థులతో నిండిపోగా గ్రామస్తులంతా నివ్వరపోయారు. సేవలందించిన గురువును మరిచిపోకుండా తమ గురువు ఎప్పుడు ఓడిపోవద్దని విద్యార్థులంతా ప్రచారం చేయడంతో గ్రామస్తులంతా ఆలోచనలోపడ్డారు.

# ఎన్నికల్లో ఓటర్లను పలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు

**-మద్యాన్ని డంపు చేసిన,తప్పుడు ఆరోపణలు చేసిన కేసులు**

**- 44గంటల ముందే ప్రచారం క్లోజ్ చేయాలి**

**- మీడియా సమావేశంలో ఎస్సై రేణికుంట సాయికృష్ణ**



**చిగురుమామిడి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన, బెదిరింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయిక ృష? హెచ్చరించారు.ఆదివారం చిగురుమామిడి పోలీస్స్టేషన్లో ఎస్సై విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగా ఎన్నికలనిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని,శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చెప్పారు.మండలంలోని 17 గ్రామాల్లో 73మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, 174 వార్డులకు గాను ఏకగ్రీవం అయ్యాయని, మరో 161వార్డులకు 467మంది పోటీ చేస్తున్నట్లు చెప్పారు.అభ్యర్థులు పోలింగ్ తేదీకి 44గంటల ముందు నుండే ప్రచారం ముగించాలని చెప్పారు.వాహనాలకు మైక్ సెట్ కు పర్మిషన్,ప్రచారాలకు అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు పోలీసుల అనుమతి తీసుకోవాలని చెప్పారు.12వ తేదీ 5గంటల వరకు మాత్రమేప్రచారం ముగించాలి అని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 11మంది డీజే ఓనర్లను,మరో 50మందిని తాహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఓటర్లకు డబ్బులు పంచిన,అభ్యర్థుల గుర్తులకు సంబంధించిన వస్తువులనుపంపిణీ చేసిన,తప్పుడు ఆరోపణలు ప్రకటనలు చేసినచట్టరీత్యా నేరమవుతుందన్నారు. మద్యం సీసాలను డంపు చేయడం,50వేలకు పైగా అవును తరలించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. 14న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులను,పోలీసులను,మండల పరిషత్ అధికారులను సంప్రదించాలని వివరించారు.ఈనెల 12న వివిధ గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# నారి శక్తి అవార్డు 2025కు తేజస్వి బండారి ఎంపిక



**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి) డిసెంబర్ 7:**ఎమ్మెస్ అగర్వాల్ గ్రూప్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ తేజస్వి బండారి ప్రముఖ నారి శక్తి అవార్డు 2025 %--% గోవా ఎడిషన్లో ప్రొఫెషనల్ ఉమన్ అచీవర్ అవార్డ్ కు ఎంపికయ్యారు. కార్పొరేట్ రంగంలో ఆమె ప్రతిభ, నిబద్ధత, నాయకత్వం ఈ గౌరవానికి కారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14న గోవాలో నిర్వహించే కార్యక్రమంలో తేజస్వి అవార్డు ను అందుకోనున్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



**దామెర,డిసెంబర్07,(ప్రజాజ్యోతి):** టాస్క్‌ఫోర్స్ అధికారులు విశ్వసనీయ సమాచారంపై దాడులు నిర్వహించి దామెర మండలంలోని రాజరాజేశ్వరి రైస్ మిల్ నుంచి భారీగా ప్రభుత్వ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన జులూరి అశోక్ (49) తన రైస్ మిల్‌లో సుమారు 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఈ బియ్యం మొత్తం విలువ రూ. 75,000 గా అధికారులు అంచనా వేశారు.దాడిలో పట్టుబడిన బియ్యం, నిందితుడిని దామెర పోలీసులకి అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ చర్యల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్, ఎఎస్ఐ కేసు సుధాకర్ మరియు టాస్క్‌ఫోర్స్ బ ృందం పాల్గొన్నారు.